PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 12-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :39 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## హైదరాబాద్ సీపీ సజ్జనార్‌తో చిరంజీవి భేటీ

హైదరాబాద్: ప్రముఖ సినీనటుడు చిరంజీవి.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ సీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 14న తెలంగాణ బంద్ నిర్వహిస్తాం: ఎంపీ ఆర్.కృష్ణయ్య



# దిగుమతులపై ఆధారపడొద్దు.. ఆ పంట సాగును పెంచండి: మోదీ

## భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలి.

కేవలం వరి, గోధుమ పంటలపైనే కాకుండా, ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల సాగును పెంచాలని రైతులకు సూచించారు.



ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి.

పంటల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు.

కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే, తమ ప్రభుత్వం పదేళ్లలో రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు.

దేశం 'వికసిత్ భారత్' వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.

## 16న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్: ఈ నెల 16న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, బీసీ రిజర్వేషన్ల అంశంపై ఇందులో చర్చించే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సందిగ్ధం ఏర్పడిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

## ఢిల్లీకి చేరిన భాజపా అభ్యర్థి ఎంపిక ప్రక్రియ



హైదరాబాద్: భాజపా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థి ఎంపిక ప్రక్రియ ఢిల్లీకి చేరింది. అభ్యర్థిని ఖరారు చేసేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీ జాతీయ ముఖ్య నేతలు సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్‌తో ఆయన భేటీ కానున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిటీ ఖరారు చేసిన ముగ్గురు అభ్యర్థుల జాబితాను రామచందర్‌రావు జాతీయ నాయకత్వానికి అందించనున్నారు. పార్లమెంటరీ పార్టీ బోర్డులో చర్చ అనంతరం భాజపా అభ్యర్థిని ప్రకటించనుంది.

# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

# 42 శాతం బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం

## పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్



బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్ తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింఘ్వి తో పాటు సిద్దార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా మారినా..



హనుమకొండ: దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



## సిఎం రేవంత్ రెడ్డి నల్లమల పిల్లి

కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే,

## అధిక వడ్డీ పేరుతో రూ.50 కోట్ల మోసం.. నిందితుడి అరెస్టు




2లో

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో టీషర్టుల ఉత్పత్తిపై కేటీఆర్ హర్షం



# సీజేఐ పై దాడి,కి నిరసనగా

**- గంభీరావుపేట బంద్ విజయవంతంలిజాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

**- ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ మాలల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ**

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని నివసిస్తూ గంభీరావుపేట బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. దుకాణదారులు, వ్యాపారులు, కార్మికులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ప్రజాస్వామ్య దేశంలో దేనికైనా వాక్ స్వాతంత్రం ఉందని, భారత ప్రజాస్వామ్య ప్రతీకకు ప్రతిరూపమైన న్యాయస్థానంలోనే ప్రధాన్యమూర్తికి రక్షణ లేకుండా పోతే ఎలా? గత 80 సంవత్సరాలుగా దళిత సమాజం ఎన్నో అవమానాలను ఓర్చుకొని ఎన్నో దాడులకు గురైన కానీ ఎన్నడూ ప్రతి దాడులకు దిగలేదని, అలాంటిది ఒక దళిత ప్రధాన న్యాయమూర్తి పై కు అగ్రకుల లాయరు దాడి చేయడం హేయమైన చర్య అని ఇది ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని, ఈ సందర్భంగా ఈ దాడిని ఖండిస్తున్నాం. రాబోయే కాలంలో అనగారిన వర్గం బలమైన భావజాలంతో ముందుకు వెళ్లి, బహుజన జాతి బలోపేతానికి కృషి చేయాలని, ప్రతి



ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి హక్కులు తెలుసుకున్నట్లయితే ఇలాంటి దాడులను ఎదుర్కొని ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము ఈరోజు నిరసన కార్యక్రమానికి సహకరించిన దళిత జై భీములు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ ఎగదండి స్వామి మల్యాల రాజ్వీర్ ఏడ బోయిన రాజు మండల జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు అధ్యక్షులు లక్కం బాబు గన్నె నాగరాజు బార ధనరాజ్ బండమీది దేవయ్య శనిగారపు నరేష్ వర్మ టేకుమల్ల రాజు టేకుమల్ల చక్రధర్ తోడేటి సుదర్శన్ నల్ల శ్రీధర్ దారా శివకుమార్ జీడి వంశీ కడారి సందీప్ కలట్ల శ్రీనివాస్ దాసరి చంద్రం ఎగదండి రామస్వామి ఇక్బాల్ బాయి బిస్క సతీష్ టేకుమల రాజనర్స్ ఎగదండి అర్జున్ బండ రాజు ఎగదండి రవి మేడిపల్లి సతీష్ కలట్లా రాములు తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి పుత్రికకు కరువైన లక్ష్మి కటాక్షం

**- వైద్య విద్య కళాశాల ఫీజు కోసం దాతల సహాయం కోసం విద్యార్థిని ఎదురు చూపు**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 11 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

చదువుల తల్లికి పేదరికం అడ్డొచ్చింది నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి సర్కార్, ప్రభుత్వ బడుల్లోనే చదివి ఎంబీబీఎస్ సీటు సాధించింది ఇప్పటివరకు అంతా బాగానే ఉన్నా మెడికల్ కళాశాలలో ఫీజు కట్టడానికి డబ్బులు లేక అయోమయంలో పడింది ఎవరైనా దాతలు తనకు సహకారం అందించాలని వేడుకుంటున్నది

జనగామ జిల్లా తరీగొప్పుల మండలం బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన ఇరుగు మెరినా కష్ట పడి చదువుకొని హైదరాబాద్ పఠాన్ చెరువు మహేశ్వర మెడికల్ కళాశాల లో సీటు సాధించింది మెరినా తండ్రి కనకయ్య స్థానికంగా కూలి నాలి పనులు చేసుకుంటూన్నాడు తల్లి లక్ష్మి అనారోగ్యం తో మరణించింది తండ్రి కనకయ్య వృద్ధుడు అయినప్పటికి చేతనైనా చిన్న చిన్న కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు కుతురు మెరినా ను చదివిస్తున్నాడు మెరినా పదో తరగతి వరకు ఎంజేపీబీసీ మహాత్మా జ్యోతి రావు పూలె పెంబర్తి గ్రామం లో ఉన్నత పాఠశాలలో పూర్తి చేసి ఇంటర్ మీడియట్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ మడికొండ లో చదువు కొని 967 మార్కులతో ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించింది నీట్‌లో మంచి ర్యాంక్ రావడంతో మెడికల్ కౌన్సెలింగ్‌లో పఠాన్ చెరువు మహేశ్వర వైద్య కళాశాలలో సీటు లభించింది మెడికల్ కళాశాల ఫీజుకు హాస్టల్ ఫీజు ఇతర ఖర్చులు చాలా డబ్బులు అవసరం ఉన్నది తమది నిరు పేద కుటుంబం, రేకుల రూములోనే తన తండ్రి తో కలిసి నివసిస్తున్నానని అని మెడికల్ కోర్సు పూర్తి చేయడానికి డబ్బులు లేవని ఎవరైనా దాతలు ఆదుకొని తన వైద్య చదువుకు సహకారం అందించాలని మెరినా కోరుతున్నది మెడికల్ కోర్సు పూర్తి అయ్యాక పేదలకు



సేవలందించడమే లక్ష్యంగా వైద్య వృత్తిని ఎంచుకున్నట్లు మెరినా చెబుతున్నది దాతలు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 9652409042 ఈ నంబర్ లో సంప్రదించాల్సిందిగా కోరారు.

# బురగోని శ్రీనివాస్ గౌడ్ కు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 11 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణానికి చెందిన బురగోని శ్రీనివాస్ గౌడ్,వయస్సు 48 సంవత్సరాలు, కల్లు గీత వృతి. తన రోజు వారి వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలుజారి కింద పడడం జరిగింది. కింద పడడం వలన అతని నడుం భాగం కాళ్లు వెన్నుపూస విరగడం జరిగింది. దానితో నడుం కింది భాగం ఏ మాత్రం స్పర్శ లేకుండా అచేతనంగా కదలలేని స్థితిలో ఉంటున్నాడు,కడు పేదరికంలో ఉన్నారని వీరికి ఉండడానికి కనీసం ఇళ్ళు కూడా లేదని,పెళ్లికి వచ్చిన ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారని అరుణ్ తెలిపారు, వీరి కుటుంబానికి సంబంధించిన వివరాలు కల్లు గీత కార్మిక సంఘ



(KGKS)సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ ద్వారా తెలుసుకున్న. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు వెంటనే శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి రూ.10,000 అక్షరాల (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈరోజు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా KANA స్థానిక ప్రతినిదులు నాతి గణేష్ , బాల్నే రామచంద్రుడు గారి సహకారంతో వారు పంపిన డబ్బులను బండకింది అరుణ్,& KGKS ప్రతినిధి బృందం తో కలిసి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులకు అందజేశారు, శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకి వచ్చిన KANA సంస్థని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ, తరపున మరియు (KHANA) ప్రతినిధులకు చేర్యాల పట్టణ కల్లు గీత కార్మిక సంఘం మరియు చేర్యాల పట్టణ గౌడ సంఘం తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (KHANA)వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు (KGKSనాయకులు) పచ్చిమడ్ల సిద్ధిరాములుగౌడ్, KGKS పట్టణ నాయకులు అంబాల బుచ్చిరాములు,అంబటిగోపాల్, చెక్కిళ్ళ కనకయ్య,KGKS చేర్యాల పట్టణ అద్యక్ష కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, Kgks పట్టణనాయకులు గుడాల రాజయ్య,బూడిద చందు, పోతుగంటిప్రసాద్,నేరెళ్ళ నరేష్,గొట్టిపర్తిరాజు,మునిని భాస్కర్,గుడాల ఐలయ్య,గుడాల యాదగిరి,పచ్చిమడ్ల కృష్ణమూర్తి, పచ్చిమడ్ల సత్తయ్య, పోతుగంటిరమేష్, పచ్చిమడ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**- జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మి రాజం**

**మేకార్తి దినపత్రిక సిరిసిల్ల ప్రతినిధి**

తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల కళాశాల లో ఎల్. అశ్విని బి. చందన బి .అరుణ ఎం .అలేఖ్య విద్యార్థిని బాలికలను భాగస్వాములుగా వేదికపైకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క సూచనలతో తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి బాలికల సంక్షేమానికి కట్టుతిట్టమైన చర్యలు చేపడుతున్నది. బాలికలు బాలురతో సమానమేనని అన్ని రంగాలలో బాలికలు కూడా ఈరోజు ముందున్నారని తెలిపారు బాలికల పట్ల వివక్ష చూపించరాదని సూచించారు బాలికలు ఎన్నో ఉన్నత స్థానాలను అధిరోహించి పురుషులకు ఏమాత్రం తీసిపోరని సూచించారని చెప్పారు అలాగే సనాతన సంప్రదాయం నుంచి మహిళలు శక్తికి ప్రతిరూపాలని వివరించారు అలాగే చట్టపరంగా రాజ్యాంగపరంగా మహిళలకు సమాన హక్కులు లభిస్తాయని వివరించారు. దీనిలో భాగంగా షి టిమ్ లను బలోపేతం చేయడం, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను బలోపేతం చేయడం కేజీబీవీలు మోడల్ స్కూల్స్ తో పాటు బాలికల కోసం ప్రత్యేక విద్యాలయాలు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, గృహలక్ష్మి, గృహజ్యోతి లాంటి ప్రతి పథకంలో కూడా మహిళా భాగస్వాములకు పెద్దపీట వేస్తూ మహిళల పేరు మీదనే అన్ని ప్రొసీడింగ్స్ ఇస్తూ ప్రభుత్వం ఎన్నో విప్లవత్మక మార్పులను తీసుకొచ్చిందని వివరించారు. అలాగే షి టీం ద్వారా పోకిరిలను ఆకతాయిలను అరికట్టడానికి డిజిటల్ మాధ్యమం ద్వారా, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలను ప్రలోభాలను అరికట్టడంలో ముందున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి రజిని మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు పురుషులు మహిళలు సమానమని ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని చెప్పారు. సమాన పనికి సమాన వేతనం, ఆస్తి హక్కుల్లో సమానత్వం, లింగ నిర్ధారణ నిషేధము, మహిళల ఆత్మగౌరవానికి భంగం





కలిగిస్తే చేపట్టాల్సిన చర్యల గురించి పలువురు వ్యక్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో షి టీం ఇన్చార్జి ప్రమీల ప్రిన్సిపల్ రజిని హబ్ జెండర్ స్పెషలిస్ట్ దేవిక సఖి నిర్వాహకురాలు మమత వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల వేళ

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**

అధికార కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష బీజేపీకి మధ్య 'లోపాయికారి దోస్తాన్' ఉందంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్‌ను శంకర్‌పల్లికి చెందిన బీజేపీ నేతలు కలవడం ఈ విమర్శలకు మరింత బలం చేకూర్చింది.



# టీటీడీ టికెట్లు వాట్సాప్‌లో ఇలా చిటికెలో బుక్ చేసుకోండి స్టెప్ బై స్టెప్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**




ఆంధ్రప్రదేశ్ సర్కారు వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించి అనేక రకాల సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. క్రమంగా మరిన్ని సేవలను ఇందులో చేర్చుతున్నారుతాజాగా టీటీడీకి సంబంధించి నాలుగు సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి తెచ్చారు.స్లాటెడ్ సర్వదర్శన టోకెన్ సెంటర్స్ సమాచారంతో పాటు ప్రస్తుతం ఎన్ని టికెట్లు అందుబాటులో ఉన్నాయి? సర్వ దర్శనం క్యూలైన్ ఏ మేరకు ఉంది? శ్రీవారి దర్శనానికి ఎన్ని గంటలు పడుతోంది? శ్రీవాణి టికెట్లకు సంబంధించిన సమాచారం వంటివి దీని ద్వారా భక్తులు తెలుసుకోవచ్చు. రూమ్స్ కోసం డిపాజిట్ రీఫండ్ వివరాల వంటి సమాచారం కూడా అందుకోవచ్చు.టికెట్లు ఇలా బుక్ చేసుకోవచ్చు9552300009 వాట్సాప్ నంబర్‌ను మీ మొబైల్‌లో సేవ్ చేసుకోండి.వాట్సాప్ తెరిచి ఆ నంబర్‌కు "హాయ్ మెసేజ్ పంపండి.మీకు కావాల్సిన సేవలను ఎంచుకోండిఅందుబాటులో ఉన్న ఆప్షన్ల నుంచి "ఆలయ బుకింగ్ సేవలు" ఎంచుకోండి.దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతర సేవలను బుక్ చేసుకోవడానికి చాట్‌బాట్ సూచనలు ఇస్తుంది.స్లాటెడ్ సర్వదర్శనంతో పాటు సర్వ దర్శనం, శ్రీవాణి కౌంటర్ స్టేటస్ డిపాజిట్ రీఫండ్ లైవ్ స్టేటస్ ఆప్షన్లు ఉంటాయి.వాట్సాప్‌లో బుకింగ్ వివరాలను అందుకుంటారు.దాన్ని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోండి.

# బాకీ కార్డు..

**- కాంగ్రెస్ మీద బీఆర్ఎస్ సంధించిన బ్రహ్మాస్త్రం**

**- అలవిగాని 420 హామీలను ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టి తీరా గెలిచాక హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో, ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బాకీ కార్డులు విడుదల చేశారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న పాల్గొన్నారు ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్లకు వచ్చే కాంగ్రెస్ నాయకులను ఈ బాకీ కార్డులు చూపించి నిలదీయండి.



# మృతుని కుటుంబాలను పరామర్శించిన డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి

**మే కార్తిదినపత్రిక అక్టోబర్ 11 దూలిమిట్ట ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



దూలిమిట్ట గ్రామంలోని దుబ్బుడు పాపి రెడ్డి మరియు తాళ్ళపల్లి రామస్వామి మృతి చెందడం జరిగినది. ఈ విషయం తెలుసుకోని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి,ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో దూలిమిట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోల సాయిలు గౌడ్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లత,గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు నాగిళ్ల బుచ్చిరెడ్డి బేక్కల్ దేవస్థాన చైర్మన్ చొప్పరి మల్లేశం మండల కార్యదర్శి కనక రాములు మాజీ సర్పంచులు సందీటి లక్ష్మి, సుద్దాల రేణుక నరసింహులు, యాదగిరి, పాలిటీ శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి ,బందల పాపిరెడ్డి ,చిన్నోజు రాజు, చిన్నోజు బ్రహ్మాచారి, నాచగోని నరహరి రావుల కమలాకర్ బెక్కల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహులు యూత్ నాయకులు తూశాలపురం బాబు, చిలుక గోవర్ధన్ , సుద్దాల సాయి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,వివిధ మండలాల నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నేతలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేకార్తి దినపత్రిక
12-10-2025

# బాధిత కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం

**- ఉదారత చాటుకున్న వంగ వెంకట్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఇసాక్ కు ఇటీవల విధి నిర్వహణలో పెయింటింగ్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి రెండు చేతులు తీవ్ర గాయాలైనాయి. ఈ సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన వంగ నారాయణరెడ్డి కుమారుడు వంగ వెంకట్ రెడ్డి రూ. ఒక లక్ష నగదును ఇసాక్ భార్యకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ మూగ వ్యక్తి విధి నిర్వహణలో రెండు చేతులు కోల్పోవడం జరిగిందని ఉదారత భావనతో వెంకట్ రెడ్డి ముందుకు వచ్చి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఔన్నత్యాన్ని చాటుకున్నాడని అన్నారు. తనతోపాటు వెంకట్ రెడ్డి తల్లి పద్మ, జెసిబి నరసింహులు తదితరులు ఉన్నారు.

# ప్రసిద్ధి పుణ్యక్షేత్రం అయిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ వేములవాడ



వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను పల్లకి సేవలో భీమేశ్వర ఆలయం కి తీసుకెళు న్న ఆలయ అధికారులు, అర్చకులు హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, పట్టణ ప్రజలు, భక్తులు భీమేశ్వర ఆలయంలో పలు రకాల పూజలను ప్రారంభం చేసిన ఆలయ అధికారులు.

# తెలంగాణ రైజింగ్ సర్వే.. మీరూ పాల్గొనండి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి




తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. సీఎం రేవంత్రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ తయారు చేస్తోంది. అందరి ఆలోచనలు, సూచనలకు ఇందులో ప్రాధాన్యమిస్తోంది. ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు సిటిజన్ సర్వే చేపడుతోంది. తెలంగాణ భవిష్యత్ నిర్మాణంలో పాలుపంచుకునే పౌరులందరూ సర్వేలో పాలుపంచుకొండి.

# సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి పై దాడి ప్రజా స్వామ్యానికే గొడ్డలి పెట్టు

**- ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి**
**- చేర్యాల అఖిలపక్షం నాయకుల డిమాండ్**

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 11
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.





సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో అత్యంత దారుణంగా కిరాతకంగా న్యాయమూర్తి పై జరిపిన దాడి రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో లు తీవ్రంగా ఖండించారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇంచార్జి సనవాల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయమూర్తులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, భారత రాజ్యాంగానికి, న్యాయ వ్యవస్థకు భంగం కలిగించే ఇటు వంటి దుశ్చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా తీవ్రంగా కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిలపక్షం నాయకులు గూడెపు సుదర్శన్, ఆత్మకూరి హరికృష్ణ, ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 14న తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాలు

మేకార్తీ దినపత్రిక

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు నిరసనగా 14న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన బీసీ సంఘాలు ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరిన బీసీ నేత ఆర్.కృష్ణయ్య



# గవర్నర్ చేతులమీదుగా పథకాలను అందుకున్న మణికంఠ స్వామి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

వేదంతా చార్యం శ్రీ.శ్రీ. శ్రీ. 108 గురు సిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వామి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ ఆనంది జెన్ పాటిల్ చేతుల మీదుగా మూడు బంగారం పథకాలను అందుకున్నారు. బోధన్ పట్టణంలోని జంగం గల్లికి చెందిన గురు సిద్ధ మణికంఠ శివాచార్య మహా సామి వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో మొదటి స్థానం సాధించి మూడు బంగారు పథకాలను గెలుచుకొని గొప్ప గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయ కులపతి చేతులు మీదుగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మణికంఠ స్వామికి మూడు బంగారు పథకాలను అందజేశారు. అనంతరం మణికంఠ స్వామి కాశి జంగమవాడి మఠానికి చేరుకొని మూడు పథకాలను జగద్గురు మహాస్వామి పవిత్ర పాదాల వద్ద సమర్పించారు. ఆ దివ్యమైన





క్షణంలో జగద్గురు మహా సామూజి వారు స్వయంగా తమ పవిత్ర ఆస్త్రాలతో ఆ బంగారు పథకాలను మహా స్వాముల గళం లో ధరింప చేసి వారి జ్ఞాన తేజాన్ని గురుభక్తిని ప్రశంసించారని మణికంఠ తెలిపారు. ఈ గౌరవం కేవలం దహీ వద్కర్ మఠం కె కాదని మొత్తం సనాతన వీరశైవ సమాజం గర్వ పడే మహా తరమైన ఘనత అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య

మేకార్తి దిన పత్రిక అక్టోబర్ ప్రతినిధి



ఎల్లారెడ్డిపేట పట్టణ కేంద్రానికి చెందిన బొమ్మకంటి అశోక్ గుప్తా కుమార్తె వివాహ వేడుకలకు సిరిసిల్ల లో సాయిమణికంఠ గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న - హైమావతి దంపతులు మరియు ఫ్యాక్స్ చైర్మెన్ గుండారపు కృష్ణరెడ్డి-లహరి దంపతులు మరియు ఫ్యాక్స్ డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి -రమ దంపతులు

# నేడు పీఎం ధన్ ధాన్య యోజన పథకం ప్రారంభం

**ప్రధాని మోదీ నేడు పీఎం ధన్ ధాన్య యోజన పథకం ప్రారంభం చేయనున్నారు.**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి




సాగు పద్ధతులు,వ్యవసాయ రుణాల అంశాలపై కేంద్రం దృష్టి.ఉత్పాదకత ఉన్న 100 వ్యవసాయ జిల్లాల్లో పథకం అమలు పథకాన్ని ప్రారంభించనున్న ప్రధాని మోదీ సాగు పద్ధతులు,వ్యవసాయ రుణాల అంశాలపై కేంద్రం దృష్టి. ఉత్పాదకత ఉన్న 100 వ్యవసాయ జిల్లాల్లో పథకం అమలు.

# దేశవ్యాప్తంగా ఎన్.సి.ఆర్ పి పోర్టల్ నందు 327 ఫిర్యాదులు

**- సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్**
**- క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ పేరుతో వాట్సప్ కి ఏపీకే లింక్ షేర్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతుడు అరెస్ట్**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి




వివరాలు వెల్లడించిన కె చంద్రశేఖర రెడ్డి, డి.ఎస్.పి సిరిసిల్ల సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిరిసిల్ల పట్టణ పోలీసులను అభినందించి డీఎస్పీ సిరిసిల్ల అరెస్టు చేయబడిన నిందితుడి వివరములు జైలులో ఉన్న నిందితుల వివరములు హైదరాబాద్ కు చెందిన మొహమ్మద్ కలీం పాషా, తండ్రి: బాబుజానీ అనునతడు తనకు పరిచయం ఉన్న హైదరాబాద్ కు

# ప్రధాని మోదీ ఏపీ టూర్ షెడ్యూల్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



ప్రధాని మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 16న ఉ. 7.50 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి కర్నూలు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకొంటారు. మ. 1.40 గంటలకు సుందిపెంట హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్కు చేరుకుంటారు. ఆ తర్వాత రాగ మయూరి గ్రీన్ హిల్స్ వెంచర్క శంకుస్థాపన చేయనున్నారు. ఇక, సా. 4 గంటల వరకు బహిరంగ సభలో మోదీ ప్రసంగించనున్నారు.

# పాకిస్తాన్ కోర్ట్ లో ఓ పెద్ద మనిషి పిటిషన్ వేశారు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



భారతదేశంలో మక్కా వెళ్లడానికి గవర్నమెంట్ డబ్బులు ఇస్తుంది, మాకు కూడా డబ్బులు ఇవ్వండి అని దానికి ఆ కోర్టు మన ఖురాన్ ప్రకారం కష్టపడి సంపాదించి,ఎవడి సంపాదనతో వాడే మక్కా వెళ్ళాలి, వేరే మతం వాళ్ళ డబ్బులతో కాదు అని చెప్పారు భారతదేశంలో ఉన్న తెలుగు రాష్ట్రాలకు సెపరేట్ గా వేరే ఖురాన్ ఉందా లేక పాకిస్తాన్ జడ్జి అబద్ధాలు చెప్తున్నారా

# రిజర్వేషన్లలో 50శాతం మించి ముందుకు వెళ్తే ఏ కోర్టు అయినా అడ్డుపడుతుంది సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



రాజ్యాంగం, సుప్రీంకోర్టు ఆదేశాలను అధిగమించితే తప్పులు దొర్లే అవకాశం ఉంది: లక్ష్మినారాయణ పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్తేనే మంచిది: లక్ష్మినారాయణ బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కు వెళ్ళిన ప్రయోజనం ఉండదు.స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేస్తే అభివృద్ధికి నష్టం జరుగుతుంది: లక్ష్మినారాయణ

# వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మేకార్తి దినపత్రిక అక్టోబర్ వేములవాడ

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకి సేవలో ఊరేగింపుగా తీసుకువచ్చిన ఆలయ అధికారులు, అర్చకులు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయమైన శ్రీభీమేశ్వర స్వామి దేవాలయంలో లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం నిత్యాన్నదాన సత్రం పై అంతస్తులో నేటి నుండి నిత్య కళ్యాణంశ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

# మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవాలి

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 11
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



నూతన మద్యం పాలసీ 2025- 2027 కి సంబంధించి నూతన మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానించగ ఇంతవరకు 17 మంది ఔత్సాహికులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, మిగతా అసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవలసిందిగా చేర్యాల, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. నరసింహులు కోరినారు.

దరఖాస్తు చేయదలచిన వారు రూ.3,00,000/- చలాన్ లేదా డిడి రూపంలో గాని తీసి దరఖాస్తు ఫారం తో పాటు దరఖాస్తుదారుని యొక్క మరియు పాన్ కార్డ్ మరియు (3) పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లతో సిద్దిపేట ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయం లో చివరి తేది 18.10.2025 వరకు సమర్పించవలెను.

చేర్యాల పట్టణంలో గల 6 మద్యం దుకాణాలకు -13 దరఖాస్తులు, కొమురవెల్లి కి2 దరఖాస్తులు, మద్దూర్ 01 దరఖాస్తు మరియు కుకూనూర్ పల్లి -01 దరఖాస్తులు రావడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు.

# నర్సంపేట డివిజన్ ఐహెచ్ఆర్ఎ నియామకం పత్రం అందజేత గౌరవ అధ్యక్షుడుగా బర్ల దేవదాస్

**- చెన్నారావుపేట ముఖ్య సలహాదారులుగా పర్కాల కొమురయ్య..**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ అసోసియేషన్ బార్ కౌన్సిలింగ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ సుప్రీంకోర్టు, హైకోర్టు అడ్వేకేట్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరపూడి భాస్కర్ రావు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రవి కిరణ్ ఆదేశాల మేరకు నర్సంపేట డివిజన్ ఇంచార్జి నర్మెట యాదగిరి,డివిజన్ కన్వీనర్ సాధు నర్సింగరావు ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షుడుగా బర్ల దేవదాస్ చెన్నారావుపేట మండల ముఖ్య సలహాదారుగా పర్కాల కొమురయ్య కు నియామక పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పని చేయాలని అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేయాలని వారు సూచించారు.అనంతరం డివిజన్ గౌరవ అధ్యక్షుడు బర్ల దేవదాస్ పర్కాల కొమురయ్య లు మాట్లా డుతూ.. నాపై



నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన రాష్ట్ర జిల్లా డివిజన్ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా శక్తి మేర ప్రజలకు సేవ చేయడానికి కమిటీ ఆదేశ సూచనల మేరకు తూ.చ. తప్పకుండా పని చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకులపెల్లి ఉప్పలయ్య, ఐహెచ్ఆర్ఎ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

**- స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

ప్రపంచ బాలిక దినోత్సవం అక్టోబర్ 11 సందర్భంగ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, పాల్వంచ లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన



అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతు ప్రతీ బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా , కళాశాల ప్రిన్సిపల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య,సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై మండిపడ్డ ఎంపీ రవిచంద్ర బీసీలను మోసం చేసిన పార్టీగా తీవ్ర విమర్శలు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీసీ రిజర్వేషన్ల పెంపుదలపై కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారం చేపట్టిన తర్వాత మాట తప్పిందని ఎంపీ మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్‌లో యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధులతో మాట్లాడిన రవిచంద్ర మాట్లాడుతూ, “రిజర్వేషన్ల పెంపుదల సాధారణ విషయం కాదు. అది చట్టబద్ధం కావాలంటే పార్లమెంటులో బిల్లు ఆమోదమై రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి” అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు రిజర్వేషన్ల పెంపుదలకు ఎప్పటినుంచో సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. 2014 జూన్ 14న అసెంబ్లీలో కేసీఆర్ బీసీలకు, మహిళలకు 33% రిజర్వేషన్లు ఇవ్వాలంటూ తీర్మానం చేయించారని చెప్పారు. రిజర్వేషన్ల బిల్లుపై అసెంబ్లీలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలిపిందని చెప్పారు. అయితే, “ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డెడ్” అన్నట్లు కాంగ్రెస్ వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పులిపై స్వారీ చేస్తున్నారని, ఇక దిగి రావడం అంత తేలిక కాదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజల్ని మోసం చేయడం, హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం “డైవర్షన్ పాలిటిక్స్”కు నిదర్శనమని అన్నారు. రిజర్వేషన్ల పెంపు విషయంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, బీసీలకు



మేలు చేయాలనే సంకల్పం కూడా లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమిలో కలిపి 250 మందికి పైగా ఎంపీలు ఉన్నా, రాహుల్ గాంధీ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని తెలిపారు. తమిళనాడులో జయలలిత చేసిన కృషి ప్రశంసనీయం అని చెప్పారు. చివరగా, “పలుమార్లు ఇచ్చిన హామీల మేరకు 42% రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి. లేనిపక్షంలో బీసీల ఆగ్రహం తప్పదని” ఎంపీ రవిచంద్ర హెచ్చరించారు.

# నిన్నటి నుండి ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

సంగారెడ్డిలోహజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ ఆధ్వర్యంలో...

సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 11 నుండి రెండు రోజుల పాటు జరుగనున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. మొదటి రోజైన 11వ తేదీ సంగారెడ్డిలోని జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు, రాత్రి 8గంటలకు ఇర్ఫాని దర్గాలో గంధారాధన, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా ఉంటుందని అన్నారు. రెండవ రోజు 12వ తేదీ సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని



తెలిపారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరు కానున్నారని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ కోరారు. కార్యక్రమంలో అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన లా కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

సంగారెడ్డిలోని గిరిజన గురుకుల లా కళాశాలలో ప్రవేశాలకు ఈ నెల 13, 14న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఇంటర్ పాసైన, లాసెట్-2025లో అర్హత పొందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలో ఉన్న ఏకైక గిరిజన గురుకుల న్యాయ కళాశాల ఇది. ఇక్కడ చేరితే 5 ఏళ్ల లా కోర్సును ఉచితంగా పూర్తి చేయవచ్చని అన్నారు.




# భారత దేశ భవిష్యత్తు గ్రామాల అభివృద్ధితో ముడిపడి ఉన్నాయి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి







ఈరోజు జహీరాబాద్ లోని ప్రముఖ హెూటల్ లో యం. ఎస్.ఎఫ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జహీరాబాద్ క్లస్టర్ కమ్యూనిటి యూత్ లీడర్ల కారిక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గోన్న జహిరాబాద్ డి.ఎస్.పి. సైదా మరియు జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా డి.ఎస్.పి సైదా మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న యువతి యువకులకు స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇలాంటి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం మంచి శుభ సూచికం అని యువత ఉన్నత విద్య అభ్యసించి మంచి ఉదోగాలు చేస్తూ జాతి నిర్మాణంలో భాగ్య స్వామ్య%శీ% కావాలని సామాజిక భాధ్యతతో గ్రామాలలో సేవ చేయాలని పథకాలపై అవగాహన కల్పించాలని వాలెంటీర్లు నిరంతరం సమాజ సేవపై సిద్ధంగా ఉండాలని కుల మతాలకు అతీతంగా అందరితో మమేకమై సమాజానికి లాభం చేకూరే కారిక్రమాలు నిర్వహించాలని, యువత ఎలాంటి ప్రతిఫలం కోసం ఆశించకుండా సమాజం కోసం నిరంతరం తమ సేవలను కొనసాగించాలని అన్నారు.ఈ కారిక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని సుమారు 50 గ్రామాలకు చెందిన కమ్యూనిటి యూత్ లీడర్ల పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆచార్యులకు పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలపై అవగాహన

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి






ప్రపంచ పోస్టల్ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆచార్యుల కోసం పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బోనగిరి మహేష్ మాట్లాడుతూ,పోస్ట్ ఆఫీస్ పథకాలు ఎంతోకాలంగా ప్రజల విశ్వాసాన్ని సంపాదించాయి. దీర్ఘకాలికంగా స్థిరమైన రాబడిని కోరుకునే వారికి ఇవి ఉత్తమమైన పొదుపు మార్గాలు అని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి, కొత్తూరి ముకుందం, ఆచార్యులు పాల్గొన్నారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాళ్ రావు, అప్పిడి వకలాదేవి తదితరులు ప్రశంసలు తెలిపారు.

# అధికారులు భయపడాల్సిన పనిలేదు: జగ్గారెడ్డి



మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

సంగారెడ్డి: సదాశివపేటలో R&B, మున్సిపల్ అధికారులతో టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్షించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాదని, ఆ పార్టీలో అంతర్గత గొడవలు ఉన్నాయని జగ్గారెడ్డి అన్నారు. తన సమీక్షలకు వచ్చే అధికారులు భయపడాల్సిన పనిలేదని, పై అధికారుల బెదిరింపులకు తన పేరు చెప్పాలని సూచించారు.

# శ్రీ సరస్వతీ విద్యా మందిర్ లో కలర్ ఫుల్ గా ఎల్లో కలర్ డే సెలెబ్రేషన్స్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



అర్మూర్ పట్టణం లోని టీచర్స్ కాలనీ లో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో కలర్ ఫుల్ గా ఎల్లో కలర్ డే సెలెబ్రేషన్స్ జరిగాయి. ప్రీ పైమరీ విద్యార్థిని విద్యార్థులు అందరు కూడా ఎల్లో కలర్ డ్రెస్ లో పాఠశాలకు రావడం, ఎల్లో కలర్ లో వివిధ ఆర్ట్స్ చేయడం చూపారులను ఆకట్టుకున్నాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు వివిధ ఆక్టివిటీస్ లో భాగంగా కలర్ డేస్ నిర్వహించడం జరుగుందని, ప్రతి కలర్ యొక్క ఐడెంటిఫికేషన్ పిల్లలు చేయడానికి సులువుగా ఉంటుందని, ఆ కలర్ యొక్క విశిష్టత కూడా తెలుసుకోవడం వలన పిల్లల లో కలర్ యొక్క మేమేరీ గుర్తుండి పోతుందని పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల మేనేజ్మెంట్ అభిమన్యు, ప్రిన్సిపల్ వినోద్ కుమార్, ప్రీ పైమరీ భోదించే మాతాజీలు ప్రియాంక, మానస, ప్రియాంక, స్వరూప, స్రవంతి, స్వరూప,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డార్క్ హ్యూమర్.. యాక్షన్ డ్రామా



కథానాయకుడు నాని.. దర్శకుడు సుజీత్ కలయికలో ఓ చిత్రం ఖరారైన సంగతి తెలిసిందే. 'ది ప్యారడైజ్' సినిమా పూర్తికాగానే ఈ సినిమా పట్టాలెక్కనుంది. తాజాగా ఈ చిత్ర కథకు సంబంధించి దర్శకుడు సుజీత్ ఆసక్తికర విషయాల్ని బయట పెట్టారు. ఇది తన మార్క్ యాక్షన్ డ్రామాగా ఉంటూనే డార్క్ హ్యూమర్‌తో నిండి ఉంటుందని తెలిపారు. ఈ సినిమా చిత్రీకరణ క్లిష్టతరంగా ఉండనుందని.. ఇది సాంకేతికంగానూ చాలా బలంగా ఉంటుందని.. దీని కోసం ఎడిటింగ్ ప్యాటర్న్, సంగీతం పరంగా కొత్త ప్రయోగాలు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సినిమా సింహభాగం యూరప్‌లో చిత్రీకరణ చేసుకోనుంది. ఇప్పటికే స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైంది. దీనికోసం 'బ్లడీ రోమియో' అనే పేరు పరిశీలనలో ఉంది. ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మించనున్నారు.

# మరోసారి హాలీవుడ్‌లోకి దీపిక?



"తుపాకులు.. అమ్మాయిలు.. రెండూ ఒకటే. ధైర్యంగా ప్రపంచాన్ని ఎదుర్కొంటాయి" అంటూ 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది బాలీవుడ్ తార దీపికా పదుకొణె. డీజే కరుసో తెరకెక్కించారు. ఈ స్పై యాక్షన్ చిత్రంలో విన్ డీసెల్, నినా డోబ్రేవ్, రూబీ రోజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2017లో విడుదలై భారీ వసూళ్లతో రికార్డు సృష్టించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో కూడా దీపికా పదుకొణె భాగం కానున్నట్లు సమాచారం. "ఈ కొనసాగింపు సినిమా చిత్రీకరణను దీపిక కోరిక మేరకు ముంబయిలో ప్రారంభించాలని సన్నాహాలు చేస్తుంది చిత్రబృందం. తన కుమార్తె కోసం ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని దీపిక సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి మరోసారి హాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్న ఆమె సందడి ఎలా ఉంటుందో చూడాలంటే కొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే.

# ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్.. రాజమౌళి పాత్ర ప్లాన్ చేయలేదు.. కానీ: నటి అన్య




బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా పరిచయమైన సిరీస్ 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' . నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సిరీస్‌లో దర్శకుడు రాజమౌళి, హీరో ఆమిర్‌ఖాన్ అతిథి పాత్రల్లో కనిపించిన విషయం తెలిసిందే. తాజాగా వారి సన్నివేశం గురించి నటి అన్య ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆ సన్నివేశం ముందుగా ప్లాన్ చేసుకున్నది కాదని.. అప్పటికప్పుడు అనుకొని రాసినదని చెప్పారు. ఆర్యన్ 20 నిమిషాల్లో దీన్ని రాశారని తెలిపారు. "ముంబయిలోని ఓ స్టూడియోలో మేం చిత్రీకరణ చేస్తున్నాం. రాజమౌళి, ఆమిర్‌లు ఆ స్టూడియోకు వారి ప్రాజెక్ట్‌ల కోసం వచ్చారని ఆర్యన్‌కు తెలిసింది. తాను 20 నిమిషాల్లో ఒక సన్నివేశం రాస్తానని మమ్మల్ని కాస్ట్యూమ్స్ మార్చుకోమని కోరారు. మేం సిద్ధమై వచ్చేసరికి ఆర్యన్ వాళ్లను ఒప్పించడం.. సన్నివేశం వివరించడం అన్నీ అయిపోయాయి. అలా అప్పటికప్పుడు ఆర్యన్ సన్నివేశం రాయడం.. వారు అతిథి పాత్రల్లో మెరవడం అన్నీ పూర్తయ్యాయి" అని ఈ సిరీస్‌లో కీలకపాత్ర పోషించిన అన్య సింగ్ తెలిపారు.బాలీవుడ్‌లో తొలి ప్రయత్నంలోనే హిట్ కొట్టిన హీరో జీవితంలో ఎలాంటి మార్పులొచ్చాయన్న కథాంశంతో 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' రూపొందింది. ఈనెల 18న ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో విడుదలైంది.

# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు: రుక్మిణి వసంత్



'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు."నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. 'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీమ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశాను" అని రుక్మిణి తెలిపారు.కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. నటుడిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.




# 'దేవర 2'కు సిద్ధంగా ఉండండి..

## హిట్ సినిమాకు ఏడాది

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర' . గతేడాది సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఎన్టీఆర్‌లోని మాస్‌ను ప్రేక్షకులకు పరిచయం చేసి హిట్‌ను సొంతం చేసుకుంది. 'దేవర' విడుదలై ఏడాది అయిన సందర్భంగా నిర్మాణసంస్థ దీని సీక్వెల్ పోస్టర్‌ను విడుదల చేసింది. అందరూ 'దేవర 2' కోసం సిద్ధంగా ఉండాలని పేర్కొంది."దేవర ప్రతి సముద్ర తీరాన్ని వణికించి నేటికి ఏడాది పూర్తయింది. ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి" అని నిర్మాణసంస్థ ఒక పోస్ట్ పెట్టింది. దీంతో త్వరలోనే ఈ సీక్వెల్ పనులు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఇది ముస్తాబవుతోంది. ఇప్పటికే పలు షెడ్యూళ్లు పూర్తి చేసుకున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని షూటింగ్ పూర్తికాగానే ఎన్టీఆర్ 'దేవర 2' నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్ 1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు. ఎన్టీఆర్ కూడా ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. మొదటి భాగం విజయం సాధించడంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందని పలు సందర్భాల్లో వెల్లడించారు.

# తొలి సినిమా దర్శకుడితో ఐదోసారి?



'ప్యార్ కా పంచ్‌నామా' ఫ్రాంచైజీ, 'ఆకాశ్ వాణి', 'సోను కే టిటు కి స్వీటీ' లాంటి చిత్రాలతో హిట్ కాంబినేషన్‌గా నిలిచారు హీరో కార్తిక్ ఆర్యన్, దర్శకుడు లవ్ రంజన్. ఇప్పుడీ విజయవంతమైన కలయికలో మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తోంది. "లవ్ రంజన్ దర్శకత్వం వహించిన 'ప్యార్ కా పంచ్‌నామా' సినిమాతోనే తెరకు పరిచయమయ్యారు కార్తిక్. ఇప్పుడాయన తన మొదటి చిత్ర దర్శకుడితో ఐదోసారి చేతులు కలపనున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టును మునుపటి చిత్రాల్లాగే బలమైన వినోదం, సంగీతంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్నారు. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాది ప్రథమార్థంలో సెట్స్ పైకి వెళ్లనుందీ చిత్రం" అని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం కార్తిక్.. శ్రీలీలతో కలిసి ఓ ప్రేమకథా చిత్రంతో బిజీగా ఉన్నారు.

*PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.*
*RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com*